క్లుప్తంగా

ఓటు చోరీపై త్వరలో సంతకాల సేకరణ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎలీజా

చింతలపూడి : దొంగ ఓట్లపై జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా త్వరలో సంతకాల సేకరణ చేయనున్నట్టు ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా తెలిపారు. శుక్రవారం చింతలపూడి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అధికారం కోసం దొంగ ఓట్లు దారి ఎన్నుకోవడం, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అందించిన ఓటు హక్కును అవమానించడమేనని వివరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొయ్యలగూడెం: ఆరిపాటి దిబ్బలు (కనకాద్రిపురం) సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో డీఈ పీర్ అహమ్మద్ ఖాన్ తెలిపారు. పొంగుటూరు, కన్నాయిగుడెం ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభం



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎంపీ

జంగారెడ్డిగూడెం: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసును ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం – చింతలపూడి బస్సు సర్వీసు, జంగారెడ్డిగూడెం – పోలవరం బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనుడి దుర్మరణం

బుట్టాయగూడెం: మండలంలోని రెడ్డిగణపవరం శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక గిరిజనుడు మృతి చెందాడు. స్థానికులు, మాజీ సర్పంచ్ కోర్స బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం మావుళ్లవారిగూడెం గ్రామం నుంచి జీడిమామిడిపుల్లల లోడుతో వస్తున్న ట్రాక్టర్ రెడ్డిగణపవరం సమీపంలో బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరానికి చెందిన కలుం గంగరాజు (51)ను ఢీకొట్టింది. వ్యవసాయ పనుల నిమిత్తం రెడ్డిగణపవరం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న గంగరాజు తలవైపు పుల్లలు తలగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై దుర్గామహేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణంరాజులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. టాక్టర్‌ను బుట్టాయగూడెం స్టేషన్‌కు, గంగరాజు మృతదేహాన్ని పీఎం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

సిమెంట్ బల్లల ఏర్పాటు

కొయ్యలగూడెం: ప్రయాణికుల సౌకర్యార్థం కొయ్యలగూడెంలోని పలు కూడళ్ల వద్ద ఆటో యూనియన్ల సభ్యులు సుమారు రూ.25 వేలు విరాళాలతో సిమెంట్ బల్లల ఏర్పాటు ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. ఆర్టీసీలో స్త్రీలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించిన నేపథ్యంలో ప్రభుత్వం ఆటోవాలాల జీవనోపాధి మార్గాలు కూడా చూడాలని యూనియన్ నాయకులు కోరారు.

భక్తిశ్రద్ధలతో 'మణి ద్వీపవర్ణన'

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం శివారు కుమ్మరిగట్టు వద్ద ఉన్న విజయ గణపతి ఆలయంలో శుక్రవారం సాయంత్రం మణి ద్వీప వర్ణన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా బైనగూడెంకు చెందిన శ్రీవెంకటేశ్వర భజనా బృందం వారిచే మణి ద్వీప వర్ణన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

క్షేత్ర దేవతకు కుంకుమ పూజలు

ద్వారకాతిరుమల: శ్రావణమాసం నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని క్షేత్ర దేవత శ్రీ కుంకుళ్లమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. గర్భాలయంలో కొలువైన అమ్మవారికి అర్చకులు కుంకుమ పూజలు చేశారు.

అమ్మవార్లకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారు శుక్రవారం వివిధ రకాల పండ్ల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

గంధంతో జగన్నాథుడు

కొయ్యలగూడెం: శ్రీకృష్ణాష్టమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం టెంపుల్స్ సెంటర్లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాలస్వామి ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని హరిద్ర చందనోత్సవ (పసుపు గంధంతో) అలంకరించారు. అర్చకులు పూజలు చేశారు.

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు

- అమర వీరుల త్యాగాలను స్మరించుకున్న నాయకులు
- స్టీట్లు పంపిణీ



బుట్టాయగూడెం : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బాలరాజు, నాయకులు



జంగారెడ్డిగూడెం : జెండా వందనంలో పాల్గొన్న జెట్టి గురునాథరావు తదితరులు

చింతలపూడి : స్వాతంత్ర్య వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ బి.రాంబాబు నాయక్, తహసీల్దార్ కార్యాలయం, నగర పంచాయితీ, సొసైటీల వద్ద ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సతీష్ కుమార్, జామియ మస్జిద్ వద్ద జమాతే ఇస్లామిక్ హింద్ సభ్యులు ఎంఏ రజాక్, చింతంపల్లి, వెంకటాద్రిగూడెం, ప్రగడవరం, గణిజర్ల పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు తాండ్ర రామకృష్ణారావు, ఆర్‌వీ రామారావు, భూపతి, వెంకట్రావు పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద వేడుకలు నిర్వహించారు.

వాడవాడలా స్వాతంత్ర్య సంబరాలు

కామవరపుకోట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామన్నపాలెం పంచాయతీలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు సూచన మేరకు ఆ పార్టీ మండల కన్వీనర్ రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు మంచినీటి స్టీలు బాటిళ్లు పంపిణీ చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి మోహన్‌రావు, వాసే ఆనంద్, మేరుగు బాబురావు, సాయన కనకరాజు, చిలుకూరు సుబ్బారావు, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, నానది సాగర్, గుర్రాల రవికుమార్, ఉప్పలపాటి మోహన్‌రావు, గ్రామ సర్పంచ్ రాయింకుల తులసి, వైస్ ఎంపీపీలు తమ్మిశెట్టి గిరిజ, కనికెళ్లి రత్నకుమారి, నార్ని సతీష్, ఎంపీటీసీలు బొల్లు సత్యనారాయణ, పి.ప్రశాంత్, మహమ్మద్ కరీముల్లా, మేడంకి పద్మ చిన్నారావు, గుర్రాల రవికుమార్, టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్, గంట భాస్కరరావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, పాకలపాటి గాంధీ, తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ కడిమి రమేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపీడీఓ ముల్లగిరి సరళ కుమారి, ఎంఈఓలు డి.సుబ్బారావు, చిన్న ప్రశాంత్ కుమార్, ఏఓ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెం మండలంలో..

లింగపాలెం : మండలంలో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ మునునూరి వెంకటలక్ష్మి, ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకన్న, పతాకాన్ని ఎగురవేశారు. గ్రామ సచివాలయం, పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచ్‌లు, విద్యా సంస్థల్లో విద్యాకమిటీ చైర్మన్లు, సొసైటీల్లో చైర్‌పర్సన్లు పతాకావిష్కరణ చేశారు. ధర్మాజీగూడెం హైస్కూల్‌లో 10వ తరగతిలో మండలం, హైస్కూల్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన షేక్ యాకూబ్‌వలీకి, ఇదే హైస్కూల్‌లో ఉద్యోగం చేసిన పరసా సత్తిరాజు జ్ఞాపకార్థం రూ.10 వేలు ప్రోత్సాహకం వైస్ ఎంపీపీ మట్టా సురేష్ బాబు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ కె.వాణి, తహసీల్దార్ షా, ఏఓ ప్రదీప్, ఎంఈఓ రామారావు, సీఆర్ఎంటీలు గుడిపూడి కుమార్ మంగళం, టి.కనకరాజు, ఎంఈఓలు కె.రామారావు, జె.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు మండలంలో..

వేలేరుపాడు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్ సురేంద్ర , ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వి.లక్ష్మీదేవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నవీన్‌కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ అగత, జూనియర్ కాలేజీలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హరిబాబు, హైస్కూల్‌లో హెచ్ సత్యనారాయణ, శివకాశీపురం ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము, కట్కూరు, రుద్రమకోట, తిర్లాపురం, రామవరం, నార్లవరం, మేడేపల్లి, కొయిదా సచివాలయాల్లో సర్పంచ్‌లు కట్టి ఉదయ్‌కిరణ్, సోడే వెంకమ్మ, లక్ష్మణ్, నాగంపల్లి స్వర్ణలత, విజయ, పిట్టా ప్రసాద్, రంగమ్మ, కరటం రాంబాబు, వాళ్ల కాంత జెండాలను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. రామవరం ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు చిన్ననాటి స్నేహితులు జెండాను ఎగురవేశారు. వీరిలో ఒకరు కామయ్య సర్పంచ్‌గా, మరొకరు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా, ఇంకొకరు సీపీఐ ఎంఎల్ ప్రజాపందా మాస్‌లైన్ జిల్లా నాయకుడి ఉన్నారు. వీరి స్నేహం నేటికీ కొనసాగడం స్థానికులను అబ్బుర పరిచింది.



ద్వారకాతిరుమల : మహాత్మునికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా వందనం చేసుతన్న చైర్‌పర్సన్ లక్ష్మి



కామవరపుకోట : రామన్నపాలెంలో వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పంద్రాగస్టు వేడుకలు

కొయ్యలగూడెం: పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి తహసీల్దార్ ఎస్ నాగరాజుతో కలిసి పతాకావిష్కరణ చేశారు. పీడబ్ల్యూడీ కార్యాలయంలో డీఈ మనోజ్, ఏఈ రాహుల్ భాస్కర్, లైబ్రరీలో సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, లైబ్రేరియన్ యు.రాముడు, ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, అగ్రికల్చర్ కార్యాలయంలో జాతీయ ఉత్తమ రైతు పి.పోతురాజు, వృద్ధాశ్రమంలో రోటరీ క్లబ్, కొయ్యలగూడెం వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, నూకల రాము, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వి.చంద్రశేఖర్, మెయిన్ సెంటర్లో సీపీఐ మండల కన్వీనర్ తాడిగడప ఆంజనేయరాజు ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలికల హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచ పోటీలు నిర్వహించి మానవత సంస్థ బహుమతులు ప్రదానం చేసింది.

త్యాగాల ఫలమే స్వాతంత్ర్యం

కుక్కునూరు: ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మన దేశ స్వాతంత్ర్య ఫలమని తహసీల్దార్ కె రమేష్‌బాబు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన జెండావిష్కరణ చేశారు. ఎంపీడీఓ, అటవీశాఖ, పోలీస్ స్టేషన్, సచివాలయం కార్యాలయాల వద్ద ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, రేంజర్ కృష్ణకుమారి, ఎస్సై రాజారెడ్డి, సర్పంచ్ రావు మీనావినోద్ జెండావిష్కరణ చేశారు. వివిధ పార్టీల శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

పోలవరం మండలంలో..

పోలవరం రూరల్: పోలవరం మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, అటవీశాఖ, పీఏసీఎస్, పంచాయతీ, పెన్షనర్ల కార్యాలయాల వద్ద ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసబాబు, డిప్యూటీ తహసీల్దార్ కంభంపాటి శ్రీనివాస్, ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్, రేంజర్ ఎస్‌కే వలీ, కొణతాల ప్రసాద్, సర్పంచ్ పాదుం పుష్ప, పెన్షనర్ల అధ్యక్షులు జేవీవీ సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్ రాజశేఖర్ తదితరులు జెండాను ఆవిష్కరించారు.

జంగారెడ్డిగూడెంలో ఘనంగా వేడుకలు

జంగారెడ్డిగూడెం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని స్మరించుకోవడం గొప్ప వరమన్నారు. కమిషనర్ కేవీ రమణ, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు ప్రాంగణంలో సివిల్ జడ్జి సీహెచ్ కిషోర్ కుమార్ జెండాను ఎగురవేయగా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీఎస్ఆర్ మూర్తి, కార్యదర్శి విశ్వనాథరాజు పాల్గొన్నారు. క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ యు.రవిచంద్ర జెండా ఆవిష్కరణ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎంవీ రమణ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఆర్డీఓ ప్రశంసా పత్రం అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కొదమ జ్యోతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.స్లీవజోజి, ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ బీబీ కమల జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, క్షత్రియ సేవా సమితి, రిటైర్డ్ ఎంప్లాయిస్, సీపీఐ, రోటరీక్లబ్, వారాహీ 24 క్రాఫ్ట్స్ సంస్థ, ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జేపీ యూత్ ఆధ్వర్యంలో క్రీడా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య వేడుకలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు జెట్టి గురునాథరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. త్యాగధనుల వల్ల సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఆయన అన్నారు. ఇందిరా నగర్ కాలనీలో పార్టీ అధ్యక్షులు కర్పూరం గౌరయ్య గుప్తా, పాత బస్టాండ్ వద్ద జెట్టి గురునాథరావు, 7వ వార్డు జగజ్జీవన్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు చిటికెన అచ్యుతరామయ్య, 6, 8, వార్డు ఎస్సీ పేట సీఎస్ఐ స్కూల్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద యువజన నాయకులు జెట్టి సత్య ఆదిత్య, ఈ సేవ కేంద్రం వద్ద మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, ఊర చెరువు గాంధీ విగ్రహం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షురాలు తాడేపల్లి ఉమ, బోసు బొమ్మ సెంటర్ వద్ద ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మద్దిపాటి, లక్ష్మణ్, కొత్తూరు శ్రీను, గంగానమ్మ గుడి సెంటర్ వైఎస్ఆర్ కాంస్య విగ్రహం వద్ద మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అక్బర్ జెండాను ఆవిష్కరించారు. శ్రీనివాసపురం గ్రామ ఎస్సీ ముఖద్వారంలో జెట్టి గురునాథరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద జాతీయ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి నాగేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు, నాయకులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, పెద్దలు పాల్గొన్నారు.

మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

ద్వారకాతిరుమల: ప్రతి ఒక్కరూ మహాత్ముని అడుగు జాడల్లో నడవాలని వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి అన్నారు. మండలంలోని వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, శ్రీవారి ఆలయం, గుండుగొలనుకుంట అంగన్‌వాడీ కేంద్రం వద్ద వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, తహసీల్దార్ జేవీ సుబ్బారావు, ఎస్సై టి.సుధీర్, ఆలయ ఈఓ ఎన్‌వీ సత్యనారాయణ మూర్తి, సర్పంచ్ బండారు ధనలక్ష్మి, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎస్ఎంసీ చైర్మన్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచారు. ఆయా కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాష్, వైఎస్సార్ సీపీ నాయకులు బొండాడ వెంకన్న బాబు, రుద్ర శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, జంగా వెంకట కృష్ణారెడ్డి, మానుకొండ సుబ్బారావు, యలమర్తి భాస్కరరావు బొంతు శ్రీనివాస్, అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

వీరుల త్యాగాలను స్మరించుకుందాం

బుట్టాయగూడెం: ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం ఆరేటి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వైఎస్సార్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిపై అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన వారిలో పోలవరం మండలం కొరుటూరుకు చెందిన కారుకొండ సుబ్బారెడ్డి, ఆయన అనుచరులు కుర్ల సీతారామయ్య, కుర్లా వెంకట సుబ్బారెడ్డి, గురుగుంట్ల కొమ్మిరెడ్డితో పాటు మరికొందరు ఉన్నారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యపాలన వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలరాజు మిఠాయిలు పంచారు. పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్, నాయకులు కలగర నాని, కుక్కల లక్ష్మణరావు, కోరం సుభాష్, కోరం బద్రి, ఎంపీటీసీ గాలి దుర్గారావు, రమణ నాగు, పూనెం కృష్ణ, ఎం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణలు

కేఆర్‌పురం ఐటీడీఏ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ వద్ద పీఓ కె.రాములు నాయక్, తహసీల్దార్ చలపతిరావు, ఎంపీపీ కారం శాంతి, ఎస్సై దుర్గామహేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. డిగ్రీ కళాశాల, సచివాలయాలు, విద్యాలయాల వద్ద వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలో త్రివర్ణ పతాకలతో ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ కె.జ్యోతి, ఎంపీటీసీ చారపు సుజాత, ఏఓ బేబీ సరోజిని, ట్రికార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, కొండేపాటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ద్వారకాతిరుమల : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ బండారు ధనలక్ష్మి



చింతలపూడి : మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు



చింతలపూడి : తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్



కామవరపుకోట : జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు కడిమి రమేష్



లింగపాలెం : జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి, అధికారులు



లింగపాలెం : ధర్మాజీగూడెంలో యాకుబ్‌వలీకి చెక్కును అందిస్తున్న వైస్ ఎంపీపీ మట్టా సురేష్



వేలేరుపాడు : స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



కొయ్యలగూడెం : తహసీల్దార్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం



కుక్కునూరు : జెండా ఆవిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రమేష్‌బాబు



పోలవరం రూరల్ : జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి



ఐటీడీఏ వద్ద జెండా ఎగురవేస్తున్న పీఓ రాములు నాయక్

మహాత్మా.. మన్నించు!



హైస్కూల్‌లోని గాంధీ విగ్రహం

జంగారెడ్డిగూడెం: భారతదేశం స్వేచ్ఛావాయులు పీల్చుకోవడానికి మూలకారకుల్లో ప్రథముడు గాంధీజీ. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయన విగ్రహాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. జంగారెడ్డిగూడెం జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఉన్న గాంధీజీ విగ్రహానికి కనీస గౌరవం లభించలేదు. పూల మాల వేసి దాఖలాలు లేవు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు దేశ నాయకులను గౌరవించుకోకపోవడం బాధాకరమని పలువురు పేర్కొంటున్నారు.

జూదరుల అరెస్ట్

కొయ్యలగూడెం: సరిపల్లి సమీపంలో కోడిపందాల శిబిరంపై శుక్రవారం సాయంత్రం దాడి చేసినట్టు ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు. ఆరుగురు వ్యక్తుల నుంచి రూ.12,200, బైకులు 5, కోడిపుంజులు 2 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

వెలగపాడు సీసీ రోడ్డు ప్రారంభం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్

టి.నరసాపురం: బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీ పి.మహేష్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ చైర్‌పర్సన్ జి.పద్మశ్రీ, ట్రికార్ చైర్మన్ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెలగపాడు సీసీ రోడ్డును ప్రారంభించారు. ఇటీవల తిరుమల దేవిపేటలో వేసిన బోరును, కేతవరంలోని ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని, అప్పలరాజుగూడెంలో శ్మశాన వాటికను ప్రారంభించారు.

శ్రీవారి సేవలో మంత్రి పార్థసారథి



మంత్రి పార్థసారథికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈఓ సత్యనారాయణ మూర్తి

ద్వారకాతిరుమల: స్థానిక చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం సందర్శించారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేష వస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఈఓ చినవెంకన్న చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

మహాసభల పోస్టర్ విడుదల

వేలేరుపాడు: సీపీఐ 28వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ మునీర్ పిలుపునిచ్చారు. సీపీఐ వేలేరుపాడు మండల కార్యాలయంలో శుక్రవారం మహాసభల వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో మహాసభలు నిర్వహించనున్నట్టు మునీర్ తెలిపారు. కారం దారయ్య, బాడిశ రాము, పిట్టా ప్రసాద్ పాల్గొన్నారు.